ట్రిపుల్ ఐటీ ప్రహరీ దూకి పారిపోయిన విద్యార్థులు

- పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించిన రాత్రి పెట్రోలింగ్ పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- మరోసారి ఘటనలు జరగకుండా చూస్తాం : ఏవో రణధీర్

బాసర, సెప్టెంబర్ 26 : బాసర ట్రిపుల్ ఐటీలో భద్రత వ్యవస్థ లోపించింది. తాజాగా కళాశాల రెండో గేట్ వద్ద విద్యుత్ ఉపకేంద్రం పక్క నుంచి ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మంగళవారం అర్ధరాత్రి ప్రహరీ దూకి పారిపోయేందుకు యత్నించినట్టు తెలుస్తోంది. నైట్ పెట్రోలింగ్ పోలీసులు వారిని గమనించి ఇద్దరు విద్యార్థులను ట్రిపుల్ ఐటీ భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కళాశాల అధికారులు విషయాన్ని గోప్యంగా ఉంచారు. విద్యార్థులు ఎందుకు పారిపోయారో కారణాలు తెలుసుకుంటామని, మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త పడతామని ట్రిపుల్ ఐటీ ఏవో రణధీర్ అన్నారు. ట్రిపుల్ ఐటీ భద్రతా అధికారి ఒకరు వ్యక్తిగత కారణాల వల్ల సెలవుపై వెళ్లారని తెలిసింది.

అక్రమ నిర్మాణాలపై సర్వే అధికారుల కొలతలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 26: ఇంద్రవెల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుకొని ఉన్న స్థలంలో చేసిన అక్రమ నిర్మాణాలపై ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖకు చెందిన సర్వే శాఖ అధికారులు డిప్యూటీ సర్వేర్ రామేశ్వర్, సర్వేర్ అలావ్‌సింగ్ కొలతలు తీసుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని అక్రమ నిర్మాణాలను పరిశీలించి, ప్రధానరోడ్డు నుంచి ఇండ్ల వరకు కొలతలు తీసుకున్నారు. ఇండ్లలకు చెందిన పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే పూర్తి వివరాలు ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌కు అందజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 26 : మండలంలోని గిరిజన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో 5వ విడుత వాక్ ఇన్ అడ్మిషన్ కోసం అరులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 8, 10వ తరగతి ఉత్తీర్ణులై, 2024, ఆగస్టు 1 నాటికి 14 ఏళ్లు నిండిన వారు https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 28వ తేదీ 11 గంటలలోపు ఒరిజిల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో రిపోర్టు చేయాలని సూచించారు. అదేవిధంగా 1,2,3,4వ విడుతల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులు అర్హులు కారని పేర్కొన్నారు.

ఉన్నత విలువలకు నిలయం వాసవి పాఠశాల

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 26 : ఉన్నత విలువలకు నిలయంగా వాసవి పాఠశాల నిలుస్తున్నదని నిర్మల్ డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్‌లోని వాసవి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం డీఈవోను సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పోతారెడ్డి, సెక్రటరీ జగదీశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఖర్చు తక్కువ.. పోషకాలు ఎక్కువ

ఎదులాపురం, సెప్టెంబర్ 26 : పోషణ మాసంలో భాగంగా ఆదిలాబాద్ లోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రం-1లో గురువారం తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే వంటకాల ప్రదర్శన నిర్వహించారు. ఇందులో మహిళలు ఉత్సాహంగా పాల్గొని వంటకాలను ప్రదర్శించారు. వంటకాలు చేసిన మహిళలకు కిరీటంతో సత్కరించి బహుమతులు అందజేశారు. అంగన్‌వాడీ టీచర్ రాధ కాలనీలోని మహిళలు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.
PUB/0949/24

టెండర్ ప్రకటన నెం.59 to 61 _DRM_W_HYB తేది: 24-09-2024

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 18-10-2024న 15.00 గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1, టెండర్ నెం.: 59_DRM_W_ HYB, **పని పేరు:** 2 సంవత్సరాల (2024-26) కాలానికి ADEN/E-I/HYB & ADEN/E-II/ HBY అధికార పరిధిలో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ ట్యాంక్స్/ఓవర్‌హెడ్ ట్యాంక్స్/రూఫ్ ట్యాంక్స్ కలానుగత క్లీనింగ్. **సుమారు విలువ:** రూ. 1,48,67,983, **బయానా:** రూ.2,24,300.

క్ర.సం.2, టెండర్ నెం.:60_DRM_W_ HYB, **పని పేరు:** SC-DHNE సెక్షన్: దూపాడు (DUU)-ట్రెయిన్ ఆపరేషన్స్ సులభతరం చేయుటకు మరియు గూడ్స్ ట్రాఫిక్ డీల్ చేయుటకు రెండు అదనపు లూప్ లైన్స్. **సుమారు విలువ:** రూ.99,40,881, **బయానా:** రూ.1,98,800.

క్ర.సం.3, టెండర్ నెం.: 61_DRM_W_ HYB, **పని పేరు:** SC-MUE సెక్షన్:1) SSE/ P.W/ MED సెక్షన్ పరిధిలో సెస్ రిపేర్. (2024-25 షార్ట్‌లిస్ట్ చేయబడిన సెస్ రిపేర్ వర్క్-86400Cum పార్ట్). **సుమారు విలువ:**రూ.1,12,10,561, **బయానా:** రూ.2,06,100.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్,హైదరాబాద్

నెం. NW/148/WIII/Tender Notice/ 2024-25, తేది: 25-09-2024
PUB/0950/24
టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056, **అథారిటీ:** కో-ఆర్డ్, టెండర్ విలువ: రూ. 10534900.49, **బయానా:** రూ.202700.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **పని వివరణ:** పని పేరు- PAU- పూర్ణ స్టేషన్ వద్ద జంక్షన్ టైప్ అరేంజిమెంట్స్ మరియు PAU-AK లైన్‌కు సంబంధించి ఫేవరబుల్ క్రాస్‌ఓవర్ నిమిత్తం ప్రతిపాదన (అనగా UP & DN మెయిన్ లైన్ కామన్ లైన్‌గా). **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056 ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని రైల్వే ట్రాక్ పనులు ట్రాక్ మెయింటెనెన్స్ పని మినహా.

పైన తెలిపిన టెండర్ 16-10-2024న 16.00 గం.కు ముగించబడును.
DEN/Co-ord/NED

NW/148/WIII/Tender Notice/GS/ 2024-25, తేది: 17-09-2024
PUB/0951/24
దిగువ తెలిపిన పని కొరకు ఓపెన్ టెండర్ మరియు టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, **అథారిటీ:** Dy.CE/GS/NED, **ప్రకటిత టెండర్ విలువ:**రూ.13,13,02,939.30, **బయానా:** రూ. 8,06,500, పూర్తిచేయు కాలం: పన్నెండు నెలలు, **పని వివరణ:** SCR గతిశక్తి: **నాందెడ్ డివిజన్:** J-AWB సెక్షన్‌లో బద్నాపూర్- కర్మాడ్ స్టేషన్స్ (కి.మీ 19.47) మధ్య గేవ్‌రాయ్ వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రెండు లూప్‌లైన్స్) యొక్క కొత్త క్రాసింగ్ స్టేషన్. **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని బ్రిడ్జ్ మరియు ఫౌండేషన్‌లో మట్టిపని అమలు యొక్క ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పనులు.

పైన తెలిపిన టెండర్ 18-10-2024న 15.00 గం.కు ముగించబడును.
Dy. చీఫ్ ఇంజినీర్/GS/నాందెడ్
A1219

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

ప్రయాణం.. నరకప్రాయం

గాంధీనగర్ రెంకొని వాగు వద్ద కోతకు గురైన తాత్కాలిక రోడ్డు

వాగులో నుంచి వెళ్లేందుకు ఇబ్బందిపడుతున్న ప్రజలు

ఖానాపూర్, సెప్టెంబర్ 26 : ఖానాపూర్‌లో గురువారం కురిసిన వర్షానికి రెంకొనివాగు బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు కోతకు గురి కాగా వాహనదారులు నరకయాతన పడుతున్నారు. నిత్యం రహదారి మీదుగా నిర్మల్, మంచిర్యాల జిల్లాకు చెందిన వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రెండోసారి అప్రోచ్ రోడ్డు కోతకు గురికావడంతో పక్కనే ఉన్న వాగులో నుంచి మోకాళ్లలోతు వరద పారుతుండగా ప్రయాణించాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ఈ బ్రిడ్జికి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5.20 కోట్లు మంజూరు చేయగా పనులు చేపట్టడంలో కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నట్లు వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి ఖానాపూర్-తర్లపాడు మార్గంలో నిర్మించిన తాత్కాలిక రోడ్డుకు పకడ్బందీగా మరమ్మతులు చేపట్టి, బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

మహిళల అభ్యున్నతి కోసం కమిషన్ ఏర్పాటు

ఎదులాపురం : మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద

ఎదులాపురం, సెప్టెంబర్ 26: రాష్ట్రంలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రాష్ట్ర మహిళా కమిషన్ ఏర్పాటు చేసిందని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మహిళా కమిషన్ సభ్యులు ఈశ్వరీబాయి, ఆదిలాబాద్ ఏఎస్పీ సురేందర్‌తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషన్ మహిళల స్థితిగతులను మెరుగుపర్చడానికి, మహిళలకు జరిగే అన్యాయాలపై విచారణ చేయడానికి, మహిళలకు సంబంధించిన విషయాల కోసం ఈ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్ ఇక్కడున్న వారిలో ఎంత మందికి అవగాహన ఉందని, అవసరమైతే సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాల డీడబ్ల్యూవోలు, సీడీపీవోలు, వైద్యం, మెప్మా తదితర శాఖల వారీగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనుల తీరును కమిషన్ చైర్‌పర్సన్‌కు తెలిపారు. కమిషన్ చైర్‌పర్సన్ అధికారులందరూ ప్రాక్టికల్‌గా గ్రౌండింగ్ చేయాలని, ఎలాంటి కేసులు, న్యూట్రిషన్ ప్రాబ్లం, తదితర సమస్యలు రాకుండా గ్రామాల్లో పర్యవేక్షించి, అభివృద్ధికి తోడ్పాటునందించాలని అన్నారు.

స్వాగతం పలికిన కలెక్టర్

తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరీబాయి స్థానిక పెన్‌గంగ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ రాజర్షి షాతో కలిసి సమావేశం నిర్వహించారు. 7వ రాష్ట్రీయ పోషణ మహ్ 2024 భారత పోషకాహారం , శ్రేయస్సును మెరుగు పరచడంపై దృష్టి సారించే కార్యక్రమంలో రక్తహీనత నివారణ, వృద్ధి పర్యవేక్షణ, కాంప్లమెంటరీ ఫీడింగ్, మెరుగైన పాలన కోసం సాంకేతికత పై సంబంధిత అధికారులతో అవగాహన కల్పించారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్‌కు సన్మానం

తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. మావల మండలాధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, అట్ల గోవర్ధన్ రెడ్డి నవీన్ రెడ్డి, రహీమ్ ఖాన్ సుధాకర్ గౌడ్, ఇమామ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు వేముల రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్

జైనథ్, సెప్టెంబర్ 26 : మహిళా కమిషన్ చైర్‌పర్సన్ లక్ష్మీనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు కమిటీ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టత గురించి తెలుసుకున్నారు. ఆమె వెంట ఆత్రం సుగుణ, కుమ్ర ఈశ్వరీబాయి, కందిమౌన శ్రీనివాస్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడె గజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి, రుకేశ్ రెడ్డి, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

చిట్టడవులు చిగురించేనా..

మొక్కదశలోనే తుంచేస్తున్న దుండగులు

ఖానాపూర్ రూరల్, సెప్టెంబర్ 26 : బీర్నంది జీపీ పరిధి కుంసుపూర్ రోడ్డుకు కూతవేటు దూరంలో దాదాపు 20 టేకు చెట్లకుపైగా నరికి అడవిలోనే కుప్పగా వేశారు. గత కొద్దిగా కాలంస్తబ్ధుగా ఉన్న అడవుల్లో అక్రమార్కులు అలజడి సృష్టిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం పాత ఎల్లాపూర్, సత్తనపల్లి అడవుల్లో జరిగిన వన మేదం ఘటన మరువకముందే బీర్నంది అడవిలో మళ్లీ నరికివేత యథేచ్ఛగా కొనసాగుతుంది. అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతోనే అడవులు అంతరించి పోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ అడవుల సంరక్షణకు కృషి చేయాలని కోరుతున్నారు.

నరికివేసి కుప్పగా పడేసిన టేకు చెట్లు

త్వరలో జిల్లాకు గవర్నర్

ఉట్నూర్, సెప్టెంబర్ 26 : త్వరలో ఆదిలాబాద్ జిల్లాలో గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ పర్యటన ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసులతో సీఎం సమావేశం ఉంటుందని, గవర్నర్ పర్యటన కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

28న జాతీయ లోక్ అదాలత్

మాట్లాడుతున్న జడ్జి సౌజన్య

ఎదులాపురం, సెప్టెంబర్ 26 : లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలు గెలిచినట్లు అని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బోనగిరి సౌజన్య అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని డీఎల్ఎస్ఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 28వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇది వరకు కోర్టు ముందుకు రాని కేసులు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునే, రాజీ చేసుకునే వేదిక లోక్ అదాలత్ అని గుర్తుచేశారు. లోక్ అదాలత్ ద్వారా సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబతగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటి కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్రమ నిర్మాణాలపై సర్వే అధికారుల కొలతలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 26: ఇంద్రవెల్లిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుకొని ఉన్న స్థలంలో చేసిన అక్రమ నిర్మాణాలపై ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖకు చెందిన సర్వే శాఖ అధికారులు డిప్యూటీ సర్వేర్ రామేశ్వర్, సర్వేర్ అలావ్‌సింగ్ కొలతలు తీసుకున్నారు. గురువారం మండల కేంద్రంలోని అక్రమ నిర్మాణాలను పరిశీలించి, ప్రధానరోడ్డు నుంచి ఇండ్ల వరకు కొలతలు తీసుకున్నారు. ఇండ్లలకు చెందిన పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే పూర్తి వివరాలు ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌కు అందజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను వందశాతం రికవరీ ఉండాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 26: మహిళా సంఘాల స్త్రీనిధి రుణాలను వందశాతం రికవరీ చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం ఆదిలాబాద్‌లోని టీటీడీసీలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ స్త్రీనిధిపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలు సంఘాల సభ్యులకు ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటున్నారు, ఎస్ఈఆర్పీ, స్త్రీనిధి సిబ్బంది క్షేత్రస్థాయిలో ఏవిధంగా పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్త్రీని బకాయిలు ఏవిధంగా చెల్లిస్తున్నారు, అందులో ఫ్రాడ్ కేసులు చేసిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకున్నారో తెలుసుకున్నారు. ప్రతి మండలంలో వందశాతం రికవరీ ఉండాలని, ప్రతి మహిళా స్త్రీనిధి రుణాలు తీసుకునే విధంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. సిబ్బంది అవినీతికి పాల్పడినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి మండల సమాఖ్య ఏపీఎం, సీసీలు అందరు స్త్రీనిధి బకాయిలు వచ్చే నెల వరకు వసూలు చేస్తామని తెలిపారు. అనంతరం డీఆర్డీవో మాట్లాడుతూ సిబ్బంది తనవంతు కార్యాచరణ చేయాలని, మానటరింగ్‌లో ఏమి ఉండకూడదని తెలిపారు. అదేవిధంగా పీడీ మెప్మా మమత మాట్లాడుతూ మెప్మాకు సంబంధించి మహిళా సంఘాల బకాయిలు వచ్చే నెల వరకు కట్టిస్తామని, అవినీతి చేసిన సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో స్త్రీనిధి హైదరాబాద్ నుంచి జడ్ఎంటీవీ రవికుమార్, ఆర్ఎం పూర్ణచందర్, విజయ డెయిరీ డీడీ మధుసూదన్, డీపీఎంసీ కిషన్, డీపీఎం గంగన్న శేషరావ్, నరేందర్, హేమలత, శోభారాణి, మండలాల ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

సహకార డెయిరీలకు సమాధి!

- హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్ యత్నం
- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

ఈ నెల 23న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రోడ్డుపై పాలను పారపోసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాడి రైతు మెడపై ప్రాంతేతరుల కత్తి వేలాడుతున్నది. స్వరాష్ట్రంలో శ్వేత విప్లవానికి కేసీఆర్ ప్రభుత్వం బాటలు వేస్తే.. కాంగ్రెస్ సర్కారు కుట్రల కారణంగా విజయ డెయిరీతోపాటు మిగిలిన కో ఆపరేటివ్ డెయిరీల మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం కనిపిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో రూ.200 కోట్లకుపైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతోపాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాలవిక్రయాల అతి పెద్ద మార్కెట్ హైదరాబాద్. ఇక్కడ రోజుకు 20 లక్షల నుంచి 22 లక్షల లీటర్లకుపైగా డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విజయ డెయిరీ లాంటివి కాస్త వెనుకబడగా..ఇపుడు ఆ మార్కెట్‌ను ప్రాంతేతర డెయిరీలు ఆక్రమిస్తున్నాయి. హెరిటేజ్, జెర్సీ, అమూల్, నందిని వంటి డెయిరీలు.. స్థానిక డెయిరీలకు మించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్క హెరిటేజ్ వాళ్లే రోజుకు హైదరాబాద్‌లో 5 లక్షల లీటర్లకు పైగా పాల విక్రయాలు చేస్తున్నట్టు సదరు రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టి హైదరాబాద్ మార్కెట్ మొత్తం శాసిస్తే రాష్ట్రంలోని విజయ డెయిరీతోపాటు కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు వంటి వాటి భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదమున్నది.

రైతుల ఆదాయంపై దెబ్బ?

నిజానికి పాడి పరిశ్రమను ఆహ్వానించడం ఎవరూ తప్పుపట్టరు. కానీ సదరు పరిశ్రమతో రాష్ట్రంలోని పాడిరైతులకు వచ్చే ప్రమాదాలను పట్టించుకోకుండా రేవంత్ సర్కారు ముందు కెళ్తున్న తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే హెరిటేజ్‌లాంటి సంస్థల దాటికి విజయ డెయిరీ కుదేలవుతుండగా.. ఇపుడు ఇతర కో-ఆపరేటివ్ డెయిరీలకూ ముప్పు పొంచిఉన్నది. దీనికి కారణం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రాలో రైతులకు ఇచ్చే ఒక లీటర పాల ధరలో రూ.4 నుంచి రూ.7 వరకు వ్యత్యాసం ఉండడమే. ప్రస్తుతం 3 శాతం ఫ్యాట్ ఉన్న పాలను కరీంనగర్ డెయిరీ లీటర్‌కు రూ. 35.65కు కొనుగోలు చేస్తుండగా.. ఏపీలోని చిత్తూరులో రూ.31.50కు కొనుగోలు చేస్తున్నారు. 3.5 శాతం ఫ్యాట్ ఉన్న లీటర్‌పాలను చిత్తూరులో రూ.33కు కొనుగోలు చేస్తుండగా, కరీంనగర్ డెయిరీ రూ.40.25కు కొనుగోలు చేస్తున్నది. అంటే ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వరకు తేడా ఉన్నది. అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలోని డెయిరీల మార్కెట్‌ను దెబ్బతీసేందుకు సరికొత్త స్కీమ్ పెట్టి లేదా.. ధర తగ్గించి సదరు కంపెనీలు పాలు అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు పాల కంపెనీలు ఈ తరహా మార్కెటింగ్‌కు పాల్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రాంతేతర డెయిరీల పోటీని తట్టుకోవాలంటే రాష్ట్రంలోని కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు డెయిరీలు కూడా రైతుకు ఇచ్చే పాలసేకరణ ధరను తగ్గించాల్సి ఉంటుంది. పాల ధర తగ్గించకపోతే మార్కెట్ విక్రయాల్లో ఈ డెయిరీలు వెనుకబడిపోయే ప్రమాదమున్నది. తద్వారా డెయిరీలే మూతపడే ప్రమాదమున్నది. అదే జరిగితే కరీంనగర్, మూల్కనూరు డెయిరీ పరిధిలోనే దాదాపు 3 లక్షలకు పైగా పాడి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదమున్నది. ప్రాంతేతర డెయిరీల మార్కెట్‌కు దీటుగా పాలసేకరణ ధరలు తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు కావన్నది నిపుణుల అభిప్రాయం. ఆంధ్రాలోని పాడిరైతులకు వచ్చే ఖర్చుతో పోల్చితే.. తెలంగాణలో వాతావారణం, ఇతర మార్పుల నేపథ్యంలో 25 శాతానికిపైగా అదనపు ఖర్చు వస్తుందని పాడిపరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతాంగానికి సరిపడా రేటు గిట్టుబాటు అయ్యేందుకు కావాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టిపెటాలన్న అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి.

సగం చేపపిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులవ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉచిత చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం కోత పెట్టింది. సగానికి సగం కోత పెట్టిన ప్రభుత్వం 50శాతం చేపపిల్లల్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. తొలుత 85 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించిన మత్స్యశాఖ.. టెండర్ల సమయానికి 40 కోట్లకే పరిమితం చేసింది. చేపపిల్లల పంపిణీలో కోతకు ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న నిధులతో 40కోట్లు పంపిణీ చేస్తామని, ప్రభుత్వం నిధులిస్తే మిగిలిన సగం పంపిణీ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస